విద్యార్థి నేతల అరెస్టు అన్యాయం : ఎస్‌ఎఫ్‌ఐ

ఏలూరు అర్బన్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న విద్యార్థులను, విద్యార్థి నాయకులను నిర్బంధించి, అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ తీవ్రంగా ఖండించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు విజయవాడ ధర్నాచౌక్‌లో చేపట్టిన చలో విజయవాడలో తనతోపాటు ఏలూరు జిల్లా నాయకులు పవన్, శ్యామ్, రాఘవ్ తదితరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారన్నారు. విద్యారంగంలో మార్పులు తెస్తున్నామని, దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ పెద్దలు గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో విద్యారంగ సమస్యలు ఏమాత్రమూ పరిష్కారం కావడం లేదని ఆయన అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో నూతన భవనాలు ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతిజిల్లా ప్రధానకేంద్రంలో పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు.

మోకాళ్లపై వినూత్నంగా నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు, నాయకులు

ఒపిఎస్ అమలు కోరుతూ మోకాళ్లపై నిరసన

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిపిఎస్, సిపిఎస్‌లు రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఒపిఎస్) అమలు చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సల్మాన్ రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు వివిధ సమస్యలపై అర్ధనగ్నంగా మోకాళ్లపై వినూత్న నిరసన తెలిపారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సల్మాన్‌రాజు మాట్లాడుతూ సిపిఎస్‌ను, కొత్తగా ప్రవేశపెట్టదల్చిన జిపిఎస్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ తన వైఖరి మార్చుకోవాలని, ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించొద్దని కోరారు. ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డిదొర మాట్లాడుతూ జిఒ 117ను రద్దు చేయాలని, ఈ జిఒ వల్ల విద్యారంగంలో జరిగిన నష్టాన్ని వెంటనే పూరించాలని, 11వ పిఆర్‌సి ఎరియర్సును ఒకేసారి ఏక మొత్తంలో చెల్లించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.రంగావలి మాట్లాడుతూ ప్లస్2 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకు పిజిటి, జూనియర్ లెక్చరర్ హోదా కల్పించాలని, వారికి పిజిటి స్కేల్ వర్తింపజేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ వెంటనే విడుదల చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు, బదిలీలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్‌టియు ఉమ్మడి పశ్చిమ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి.రామారావు, కొండయ్య, షకీలాబేగం, రమాదేవి, రత్నం, గణేష్, బలరాం, నాగేశ్వరావు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యసేవలు : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్నవెంకటేష్

ప్రజాశక్తి - భీమడోలు

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు సమగ్రమైన, మెరుగైన సత్వర వైద్యసేవలందుతాయని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. సూరప్పగూడెంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో కలెక్టర్ ప్రసన్నవెంకటేష్, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు శనివారం ప్రారంభించారు. తొలుత ఆరోగ్య సురక్షపై ప్రత్యేకించిన వివిధ విభాగాలను, వారిపనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఇదేవిధంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 477 గ్రామాల్లో 168 మంది ప్రత్యేక వైద్య నిపుణులు, 160 మంది సిబ్బంది తమ సేవలందిస్తున్నారని తెలిపారు. దీనిలో నమోదైన ప్రతిఒక్కరికీ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సైతం ఈ తరహా సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. గిరిజనులకు సీనియర్ వైద్యులు సేవలందిస్తారని తెలిపారు. వైద్యరంగానికి ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం నాడు-నేడు నిధులతో పలు వైద్యశాలలను ఆధునీకరిస్తుందని, నాణ్యమైన వైద్య సేవలందించడంలో భాగంగా వైద్యులతో పాటు సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడం, పిహెచ్‌సికి ఇద్దరు వైద్యులను ప్రత్యేకించిందని, ఇదే క్రమంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఎంఎల్‌ఎ వాసుబాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యతో పాటు వైద్యానికి ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రతిఒక్కరికీ నాణ్యమైన ఉన్నతస్థాయి వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నారు. ఇంటి యజమాని కోలుకునే వరకూ కుటుంబ పోషణ కోసం ప్రత్యేక ఏర్పాట్లను ప్రభుత్వం చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 3,500 రోగాలకు అన్ని ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ డాక్టర్ శర్మిష్ట, ఆర్‌డిఒ ఖాజావలి, జెడ్‌పిటిసి సభ్యులు తుమ్మకుంటి భవానిరంగ, ఎంపిపి కనుమాల రామయ్య, ఎంపిటి చైర్‌పర్సన్ ఇంజేటి నీలిమ, ఎంపిటిసి ఇ.జూనియర్, సర్పంచి బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

విశేష స్పందన : డిఎంహెచ్‌ఒ

26 గ్రామాల్లో 5128 ఓపి నమోదు

ఏలూరు టౌన్: జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి రోజు శనివారం మంచి స్పందన లభించిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. తొలిరోజు 26 గ్రామాల్లో నిర్వహించిన ఆరోగ్య సురక్షలో సాయంత్రం ఐదు గంటల వరకు 5128 ఓపి నమోదైందన్నారు. వీరిలో 2100 మంది పురుషులు, 3028 మంది మహిళలు నమోదయ్యారని తెలిపారు. తొలిరోజు నమోదైన వారిలో ఆరోగ్య పరీక్షల అనంతరం 144 మందికి మెరుగైన వైద్యం కోసం ఆయా ఆసుపత్రులకు రిఫర్ చేశామన్నారు. వివిధ అనారోగ్య సమస్యలున్న 743 మందికి ఉచితంగా మందులు అందించామన్నారు. తొలిరోజు జగనన్న ఆరోగ్య సురక్షలో అత్యధికంగా దెందులూరు మండలంలో 460 ఓపి నమోదైందన్నారు. కలిదిండిలో 41, ముదినేపల్లిలో 102, మండవల్లిలో 104, చింతలపూడిలో 105, పెదపాడులో 118, నిడమర్రులో 131, కుక్కునూరులో 142, కామవరపుకోటలో 153, కొయ్యలగూడెంలో 161, ఉంగుటూరులో 172, ఏలూరులో 180, టి.నరసాపురంలో 188, పెదవేగిలో 195, ద్వారకాతిరుమలలో 200, వేలేరుపాడులో 209, నూజివీడులో 212, జంగారెడ్డిగూడెంలో 219, పోలవరంలో 221, కైకలూరులో 231, భీమడోలులో 237, బుట్టాయగూడెంలో 245, లింగపాలెంలో 247, చాట్రాయిలో 252, ముసునూరు మండలంలో 281 ఓపి నమోదైందన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు కేతవరం విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - టి.నరసాపురం

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కేతవరం హైస్కూల్ విద్యార్థిని మేకా యోషిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.కృష్ణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం యోషిత కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గతనెల 29వ తేదీన పెద్ద తాడేపల్లి భారతీయ విద్యా భవన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ బాలికల అండర్-14 విభాగంలో యోషిత మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. బాలికతో పాటు ఆమెకు శిక్షణ ఇచ్చిన వ్యాయామోపాధ్యాయులు జి.రమేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏసురత్నం, జార్జ్, విజయ్‌కుమార్, ఫణిశ్రీ, యోగా ఇన్‌స్ట్రక్చర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లతో విద్యార్థులు

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి : సాబ్జీ

ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో 40 రోజులు ఇటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న విద్యార్థులు

సర్టిఫికెట్లు అందజేత

ప్రజాశక్తి - ఏలూరు

స్థానిక ఎవిఆర్ విజ్ఞాన కేంద్రంలో 40 రోజులపాటు షార్ట్ టర్మ్ ఇంటర్న్ షిప్ పూర్తిచేసుకున్న కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఎ విద్యార్థులకు శనివారం సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం సాబ్జీ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవాలని సూచించారు. ఒక లక్ష్యంతో ముందుకుసాగాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో డిగ్రీతో పాటు పీజీ కోర్సులు కూడా సాధించుకోవాలని, అందుకు పోరాడాలన్నారు. ఇందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రిన్సిపల్ గిరిబాబు మాట్లాడుతూ షార్ట్ టర్మ్ ఇంటేర్న్‌షిప్ ద్వారా విద్యార్థులకు పలు అంశాల్లో శిక్షణతోపాటు కంప్యూటర్ శిక్షణ ఇచ్చిన విజ్ఞాన కేంద్రం కమిటీకి అభినందనలు తెలిపారు. ఎవిఆర్ విజ్ఞాన కేంద్రం సెక్రటరీ నరసింహారావు మాట్లాడుతూ 40 రోజుల ఇంటర్న్‌షిప్‌లో ఆరు రకాల అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దామన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఎం.లక్ష్మి, వై.ఆనందనాయుడు, పి.ఆంజనేయులు, ఎం.కృష్ణ, చైతన్య, టివి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఫైనల్ ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులు

జాబ్ మేళాకు పోటెత్తిన నిరుద్యోగులు

527 మంది హాజరు - 96 మంది ఫైనల్ ఇంటర్వ్యూకు ఎంపిక

ప్రజాశక్తి - ఉంగుటూరు

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి ఉపాధిని చూపించే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు కోరారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నారాయణపురం ఎస్ఎఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 527 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 148 మందిని వివిధ కొలువులకు ఎంపికకాగా 96 మందిని ఫైనల్ ఇంటర్వ్యూ కోసం ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ తెలిపారు. ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు కాల్ లెటర్లు అందించారు. జిల్లా ఉపాధి అధికారి మధుభూషణ్, సీడాప్ జెడిఎం పార్థసారధి, వైపి.ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపల్ విశ్వేశ్వరరావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి ప్రవీణ్, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు జయలక్ష్మి, నారాయణపురం ఎంపిటిసి సభ్యులు అరివెల్లి మహాలక్ష్మి, నాగరాజు, ఉపసర్పంచి శ్రీను, సొసైటీ ఛైర్మన్ పాపారావు బాబ్జీ పాల్గొన్నారు.

1,2 తేదీల్లో స్వచ్ఛతాహి

ఏలూరు టౌన్ : స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఏలూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల ఒకటి, రెండు తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ సంక్రాంతి కృష్ణ తెలిపారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తేదీన ఉదయం పది గంటల తర్వాత గంట పాటు స్వచ్ఛందంగా స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. రెండో తేదీన ఉదయం 8 గంటల నుంచి తొమ్మిది గంటల వరకూ ఎస్ఆర్ స్టేడియం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం సమావేశం, ర్యాలీ ఉంటాయన్నారు. ఐదు వేల మందితో మెగా సెల్ఫీ క్యాంప్ నిర్వహిస్తామన్నారు.

జిల్లాల్లో 'మోత మోగింది'

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి నేతల వినూత్న నిరసన

ఏలూరులో..

జంగారెడ్డిగూడెంలో..

స్వామినాథన్, నాగేంద్రనాథ్ మృతి తీరనిలోటు



సంతాపం తెలుపుతున్న నేతలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్.స్వామినాథన్ మృతి దేశానికి, రైతాంగ పోరాట యోధులు యెర్నేని నాగేంద్రనాథ్ మృతి రైతాంగ ఉద్యమాలకు తీరని లోటు అని రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు అన్నారు. స్థానిక ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో స్వామినాథన్, నాగేంద్రనాథ్ సంతాప సభ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, కార్యదర్శి కె.శ్రీనివాస్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, ఎఐపికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కె.గౌస్, జిల్లా కార్యదర్శి బి.సత్యనారాయణ, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడారు. స్వామినాథన్ వ్యవసాయ రంగానికి, దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆహార వృద్ధిలో మన దేశం స్వయం సమృద్ధి సాధించేందుకు విశేష కృషి చేశారన్నారు. అధిక దిగుబడినిచ్చే వరి వంగడాలను అభివృద్ధి చేయడంలో స్వామినాథన్ కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఇది దేశంలోని తక్కువ ఆదాయం గల రైతులు ఎక్కువ దిగుబడి సాధనకు సహాయ పడిందన్నారు. వ్యవసాయరంగానికి స్వామినాథన్ సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, ప్రతీ రైతు సంక్షేమంలోనూ స్వామినాథన్ జీవించి ఉంటారని చెప్పారు. రైతాంగ పోరాట యోధులు రైతాంగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు నాగేంద్రనాథ్ నిస్వార్థంగా, అంకితభావంతో రైతాంగ ఉద్యమాలను నిర్వహించారని గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, మద్దతు ధరలు వంటి అంశాలపై లోతైన అధ్యయనంతో ప్రభుత్వాలను ప్రశ్నించే వారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంను గ్రేడ్-1 మున్సిపాల్టీగా అప్‌గ్రేడ్ చేయాలి

ప్రజాశక్తి - జంగారెడ్డి గూడెం

జంగారెడ్డిగూడెంను గ్రేడ్-1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కోరుతూ మున్సిపల్ పాలకవర్గం తీర్మానాన్ని ఆమోదించింది. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. 2011 సెప్టెంబర్ మూడో తేదీన పంచాయతీ నుంచి నగరపంచాయతీగా అప్‌గ్రేడ్ అయింది. 2019 ఆగస్టు రెండో తేదీన నగరపంచాయతీ నుంచి గ్రేడ్-2 మున్సిపాలిటీగా అభివృద్ధి సాధించింది. అయితే ప్రస్తుత జనాభా 70 వేల వరకు ఉండొచ్చని, పన్నులు, పన్నేతర ఆదాయం ఏటా రూ.7.50 కోట్లు వస్తోందని సమావేశంలో పలువురు కౌన్సిలర్లు ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీని గ్రేడ్-1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయాలని ఎజెండాను పాలకవర్గ సభ్యులు ఆమోదించారు.



అభివాదం చేస్తున్న నాయకులు

3న 'బ్లాక్ డే'ను విజయవంతం చేయండి

సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల సమన్వయ కమిటీ సమావేశం పిలుపు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఢిల్లీలో రైతాంగ ఉద్యమం సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని లకింపూర్‌ఖేరిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు చేసిన హత్యాకాండకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపుమేరకు ఈనెల మూడో తేదీన నిర్వహిస్తున్న బ్లాక్ డే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని రైతు, కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఏలూరులోని ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం), కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ జిల్లా సంయుక్త సమావేశం శనివారం నిర్వహించారు. ఈనెల మూడో తేదీన జిల్లాకేంద్రం ఏలూరులో అన్ని మండల కేంద్రాల్లో బ్లాక్ డే నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన్‌రావు, ఎఐపికె ఎస్.రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌కె.గౌస్, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి బద్దా వెంకట్రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడారు. 2021 అక్టోబర్ మూడో తేదీన ఢిల్లీ రైతాంగ ఉద్యమం సందర్భంగా లకింపూర్‌ఖేరిలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులను కార్లతో తొక్కించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడు నలుగురు రైతు ఉద్యమకారులను అత్యంతదారుణంగా హత్యచేశారని గుర్తుచేశారు. ఢిల్లీలో రైతుల ఉద్యమానికి తలొగ్గిన ప్రధాని మోడీ వారికి హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రైతుల పంటలకు మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం తీసుకురావాలని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. లకింపూర్‌ఖేరి మారణకాండకు కారణమైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రి పదవి నుండి తొలగించాలని, అతని కుమారుణ్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర్‌రావు, ఎఐపికెఎస్ జిల్లా కార్యదర్శి బి.సత్యనారాయణ, ఎఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎస్.రామారావు, సిఐటియు నగర కార్యదర్శి వి.సాయిబాబా పాల్గొన్నారు.

నగరంలో ప్రొబెషనరీ డిప్యూటీ కలెక్టర్ పర్యటన

ఏలూరు అర్బన్: ఏలూరు జిల్లా ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ జి.భానుశ్రీలక్ష్మిఅన్నపూర్ణ ప్రత్యూష తమ శిక్షణలో భాగంగా శనివారం జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్, తలసేమియా బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ సెంటర్, ఎఎన్ఎం నర్సింగ్ కళాశాలను సందర్శించి అక్కడ జరిగే కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ప్రత్యూష గ్రూప్-1 పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి ప్రొబేషనరీ కలెక్టర్‌గా రావడం ఎంతో సంతోషకరమని, విధి నిర్వహణలో ప్రజలకు సేవలు చేస్తూ మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కష్టపడి చదివితే ఫలితం గొప్పగా ఉంటుందనడానికి ప్రత్యూష నిదర్శనమన్నారు. ప్రత్యూష మాట్లాడుతూ తను చదువుకునేటప్పుడు కూడా రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాల్గొన్నానని, ఇక్కడ రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలు బాగున్నాయని తెలిపారు. నర్సింగ్ విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతూ ఏ రంగంలో రాణించగలమో తెలుసుకుని ఆ రంగంలో కృషి చేస్తే విజయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి బి.బెన్ని, డాక్టర్ ఆర్ఎస్ఆర్‌కె.వరప్రసాదరావు, రేవూరి శివప్రసాద్, బిఆర్‌సి హెచ్.నారాయణ పాల్గొన్నారు.

పత్తా లేని ఫ్రెండ్లీ పోలీసింగ్..!

ఎన్నికల వేళ అందరి దృష్టి రాజకీయ పార్టీలతోపాటు అధికార యంత్రాంగంపైనా ఉండటం సహజం. ఎందుకంటే ఎప్పుడెలా ఉన్నా ఎన్నికల వేళ విమర్శలకు తావివ్వకుండా.. అధికార, ప్రతిపక్షాల నడుమ సంయమనం పాటిస్తూ చట్టప్రకారం నడుచుకుంటారనేది అధికార యంత్రాంగంపై ఒక అభిప్రాయం ఉండేది. కొంతకాలంగా ఆ అభిప్రాయానికి తూట్లు పొడిచేలా అధికారుల వైఖరి ఉంటుందనేది బహిరంగ రహస్యం. అయితే కొందరి తీరుతో తమ శాఖ లక్ష్యాలకే గండికొడుతూ అప్రతిష్ట మూటగట్టుకుంటున్నామని పోలీసు శాఖ సిబ్బంది, అధికారుల్లో నిర్వేదం కొట్టొచ్చినట్లు కన్పిస్తోందని పరిశీలకుల అభిప్రాయం.

తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వివిధ తరగతుల ప్రజానీకం వివిధ రూపాల్లో రోడ్డెక్కుతున్నారు. ఈ కోవలోనే ఈ వారంలో అంగన్వాడీలు చలో విజయవాడకు బయల్దేరగా పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. వారి డిమాండ్ కేవలం ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేత హోదాలో ఇచ్చిన హామీలు అమలు చేయాలనేదే. జగన్ ఇచ్చిన హామీలేంటో.. అంగన్వాడీలు కోరుతున్నదేమిటో బహిరంగ రహస్యమే. ప్రభుత్వం ఒక విధానపర నిర్ణయం తీసుకుని అంగన్వాడీలతో కనీసం చర్చలు జరిపినా వారికి కొంత సంతృప్తి దక్కేది. దానికి భిన్నంగా తమ చేతిలో పావులుగా ఉన్న పోలీసులను శాంతిభద్రతల పరిరక్షణ మాన్పించి ఉద్యమాలను అణచివేసేందుకు ఉపయోగించడం అందరికీ ఆందోళన కల్గించే అంశంతోపాటు పోలీసు శాఖకు అప్రతిష్టను మూటగడుతోంది. ఇదే క్రమంలో తమ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు భీమవరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. దీనికి పెద్దసంఖ్యలో విద్యార్థులు తరలొచ్చారు. సమస్యలు లేకపోతే వారేమీ సరదాగా ధర్నాకు రారుగా. ఆ విషయం సైతం పోలీసు అధికారులకు తెలియకపోవడం గమనార్హం. కలెక్టరేట్ వద్దనే తాము ధర్నా చేపడతామని విద్యార్థులంతా కలెక్టరేట్ వైపునకు వెళ్లేందుకు చేసిన ప్రయత్నం పోలీసులకు ఆగ్రహం తెప్పించింది. చాలీచాలని సిబ్బంది.. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటమో వారిని విచక్షణను కోల్పోయేలా చేసింది. విద్యార్థుల కళాశాల యాజమాన్యాలకు ఫోన్ చేసి బెదిరింపు పర్వానికి దిగడం ఎటువంటి పోలీసింగ్‌నో అర్థం కాని పరిస్థితి. ఇదేమిటని నిలదీసిన విద్యార్థి సంఘ నేతలను 'దొంగలంటూ' దూషించడం సదరు పోలీసు అధికారి ప్రవృత్తికి నిదర్శనంగా కన్పిస్తోందనే విమర్శలు విన్పిస్తున్నాయి. నాటి విద్యార్థులే నేటి పోలీసులు అనే స్పృహ లేకుండా.. ఒకవేళ విద్యార్థులు యువరక్తంతో ఆవేశ పడి ఉంటే పెద్దన్నల్లా సరి చేయాల్సింది పోయి దూషణపర్వానికి దిగడం అందరినీ విస్మయానికి గురిచేసింది. ఇప్పటికే లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా తాడేరు వంతెన సమీపంలో చోటుచేసుకున్న ఘర్షణను నియంత్రించడంలో విఫలమయ్యారనే అపవాదును పోలీసులు మూటగట్టుకున్నారు. తాజాగా విద్యార్థులపై దూషణపర్వంతో మరోసారి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఇదేనా అనే చర్చ సర్వత్రా ప్రారంభమైంది. ఎందుకంటే ప్రజలతో మమేకం కావడానికి గతంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ పోలీసులు పెద్దఎత్తున పలు కార్యక్రమాలు నిర్వహించేవారు. ఆ సందర్భాల్లో ప్రధానంగా పోలీసుల భాష గురించి ఎక్కువ చర్చ జరిగేది. కాలక్రమంలో పోలీసు సిబ్బందిలో మార్పుతో చాలా వరకూ ఇబ్బందికర, అభ్యంతరకర భాష తగ్గింది. అయితే తాజాగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఇదేనా అనే రీతిలో పాత భాషను వాడటం, దూషణపర్వానికి దిగడం, మహిళల పట్ల పురుష పోలీసులే దుందుడుకుగా వ్యవహరించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇక ఏలూరు జిల్లాలో అయితే నిరసన కార్యక్రమాల పిలుపులు సైతం అర్థం చేసుకోకుండా సంబంధం లేని నేతలను నిర్బంధించడం, దానికి గ్రూప్-1, ఐపిఎస్ అధికారులు వత్తాసు పలకడం చట్టంపైనా, సమాజ పరిస్థితులపైనా వీరికి ఉన్న అవగాహన ఇదేనా అనే అనుమానం కల్గిస్తోంది. అంగన్వాడీల ఆందోళన పూర్తయిన మరుసటి రోజు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్‌ను ఏలూరు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో నిర్బంధించడం పోలీసు ఉన్నతాధికారుల పరువును రోడ్డునపడేసింది. ఎపి ఉద్యోగపోరాట సమితికి సిఐటియుకు సంబంధం ఉందో, లేదో తెలియని దుస్థితిలో పోలీసు అధికారులు, ఆ వ్యవస్థ పని చేస్తుందా అనే అనుమానాలు వెల్లువెత్తాయి.

ఇప్పటికే నిఘా వ్యవస్థ పూర్తిగా ప్రతిపక్ష పార్టీలు, సంఘాలపైనే పెట్టడంతో నేరాలు, ఘోరాలు పెరిగిపోతున్నాయి. పట్టపగలే దాడులు, అత్యాచారాలు చోటుచేసుకునే ఆందోళనకర పరిస్థితులు రెండు జిల్లాల్లో కన్పిస్తున్నాయి. గాంధీ జయంతి సమీపిస్తున్న వేళ భీమవరంలో గాంధీ పేరిట ఉన్న గాంధీనగర్‌లో ముక్కుపచ్చలారని బాలిక చిన్నాన్న చేతిలో హత్యాచారానికి గురైందంటే పాలకులు గాంధీ వారసులా.. గాడ్సే వారసులా అనేది అందరికీ స్పష్టమవుతోంది. పాలకులు ఐదేళ్ల తర్వాత మారొచ్చు.. కానీ అధికార వ్యవస్థ మాత్రం ఒక జీవిత కాలం ఉంటుంది. నేరగాళ్ల గుండెల్లో సింహస్వప్నంలా.. ప్రజలకు రక్షణలో పెద్దన్నలా ఉండాల్సిన పోలీసు అధికారులు ఒకసారి ఫ్రెండ్లీ పోలీసింగ్ నినాదం చేపట్టి జాగ్రత్తలు తీసుకోకపోతే ఖాకీలను భూతంలా చూసే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

-వివిఎస్‌వి.ప్రసాద్

వినూత్నంగా 'స్వచ్ఛతా హి సేవ'

ఏలూరు టౌన్: జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం వినూత్నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది సిబ్బంది, పంచాయతీ రాజ్ శాఖ, గ్రామ సచివాలయం సిబ్బంది, పెదపాడు, ది పెదపాడు విశాల సహకార పరపతి సంఘం ప్రాంగణంలో 'స్వచ్ఛతా హి సేవ' అక్షరాలలో నిలబడి ఐక్యత చాటారు.

వైసిపిని బలోపేతం చేయాలి : ఎంఎల్ఎ

చింతలపూడి: రానున్న ఎన్నికలకు వైసిపిని బలోపేతం చేయాలని, మళ్లీ వైసిపినే అధికారంలోకి తీసుకురావాలని చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ ఉన్నమాట్ల ఎలిజా తెలిపారు. పట్టణంలో వైసిపి కార్యాలయం వద్ద రెండవసారి వైసిపి అధ్యక్షులుగా ఎన్నికైన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాల దిలీప్, యువరాజు, ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

'రాగిజావతో ఆరోగ్యం'

ముసునూరు: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంతో పాటు రాగిజావ కూడా విద్యార్థులకు అందించడంతో ఆరోగ్యకరంగా ఉంటారని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ తెలిపారు. శనివారం మండలంలోని వేల్పుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిడిఒ జి.రాణి, తహశీల్దార్ దాసరి సుధ, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, హెచ్ఎం ఎ.శ్రీనివాస్‌తో కలిసి రాగిజావ తాగి నాణ్యమైన భోజనంతో పాటు రాగిజావ అందించడం బాగుందని తెలిపారు.

సింంకు కృతజ్ఞతలు : ఆటో యజమానులు

ఉంగుటూరు: వాహనమిత్ర ఐదోవిడత జమచేసినందుకు ఆటో యజమానులు ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి, ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబుకు సత్కరించారు. శనివారం స్థానిక రైల్వే గేటు వద్ద ఆటో యజమానులు, వర్కర్లు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీలక్ష్మి, జడ్‌పిటిసి సభ్యులు జయలక్ష్మి, కోరాడ శివ తదితర ఆటో వర్కర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి ఆర్థికసాయం

ముసునూరు: సేవా దృక్పథంతో అగ్ని ప్రమాద బాధితునకు కొన కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం మండలంలోని వేల్పుచర్లలో గత పదిహేను రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డం తిరుపతిరావునకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. ఆ కుటుంబానికి ఎంతో కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో 25 కేజీల బియ్యం, నూతన వస్త్రాలు, దుప్పట్లు, కొంతమేర ఆర్థిక సహాయం కొన బాబూరావు, కొన పూర్ణ చంద్రరావు, కొన చైతన్య కిరణ్ కలిసి గడ్డం తిరుపతిరావు కుటుంబసభ్యులకు అందజేశారు.

'పోషక విలువలతోనే ఆరోగ్యం'

భీమడోలు: శుభ్రతతో తయారు చేసిన పోషక విలువలు గల వంటకాలను తీసుకోవడం ద్వారా విద్యార్థులు ఆరోగ్య వంతులుగా కొనసాగవచ్చని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపల్ డి.సోహిని తెలిపారు. పాఠశాలలో ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ నెలకు గాను సాంప్రదాయ విలువలతో కూడిన వంటకాల తయారీపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కె.రామకృష్ణ, అకడమిక్ డీన్ వి.భార్గవ కిరణ్, ఎఒ ముఖేష్, ఆర్ఐ పార్థసారథి, అకడమిక్ కోఆర్డినేటర్ ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాసులు

ఉంగుటూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎంపిటిసి సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ ఇచ్చిన ఆర్థిక సాయంతో తాడేపల్లిగూడెం ఆర్‌టిసి డిపో అధికారులు 160 మందికి బస్ పాసులను సిద్ధంచేసి తానిని ఎంఎల్ఎ వాసుబాబు సమక్షంలో శనివారం అందజేశారు. డిపోమేనేజర్ మూర్తి, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి జెడ్‌పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు సంధక రాంబాబు, మండ జయలక్ష్మి, పుప్పాల గోపి తదితరులు పాల్గొన్నారు. బస్సు పాసులకు ఆర్థికసాయం ఇచ్చిన బాలకృష్ణను డిపో అధికారులు సత్కరించారు.

జాషువా అవార్డు గ్రహీతకు సన్మానం

ఏలూరు: గుర్రం జాషువా 128వ జయంతి సందర్భంగా 28వ తేదీన ఏలూరులో నిర్వహించిన కార్యక్రమంలో జాషువా అవార్డు ప్రదానం చేసి సన్మానించారని ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఊటుకూరు వరప్రసాద్ తెలిపారు. భోగినగంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సమయంలో తెలుగు సాహిత్యంపై తాను చేసిన రచనలకు ఈ పురస్కారం దక్కిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాహిత్య అకాడమీ ఛైర్మన్ శ్రీలక్ష్మి సత్కరించారని తెలిపారు.

పిఆర్‌టియు మండల కమిటీ ఎన్నిక

కలిదిండి: డెమొక్రటిక్ పిఆర్‌టియు మండల శాఖ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఇ.దేవానందం, ఎండి.సనావుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు డి.శ్రీను వీరికి నియామక పత్రాలు అందజేశారని తెలిపారు. వీరి ఎంపికపట్ల డెమొక్రటిక్ పిఆర్‌టియు నాయకులు జి.పోతురాజు, డివి.నాగేశ్వరరావు, మేకా రామారావు, బెనర్జీ, ద్వారక, జయరాజు, జి.నాగరాజు, బాలాజీ తదితర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు.

గిరిజనులకు నష్టపరిహారమివ్వాలి

పోలవరం : అల్లూరి సీతారామరాజు జిల్లాలో విఎస్ఎస్ భూములు గిరిజనులకు ఏవిధంగా ఇచ్చారో అదేవిధంగా కొండ్రుకోట గ్రామపంచాయతీ ముంపుగ్రామాల ఆర్అండ్ఆర్ నిర్వాసితులకు ఇవ్వాలని కొండ్రు కోట గ్రామ సచివాలయం సిబ్బందికి నిర్వాసితులు వినతిని సమర్పించారు.

స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ శుభపరిణామం

నూజివీడు రూరల్: వ్యాయామ ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ పెట్టడం శుభపరిణామమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యనమదల హెచ్ఎం నాగరాజు తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యనమదలలో నియోజకవర్గ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ముసునూరు, నూజివీడు, చాట్రాయి, ఆగిరిపల్లి మండలాల నుంచి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులకు మెళుకువలు నేర్పడానికి ఎంతగానో స్కూల్ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రవీంద్ర, నాగేశ్వరరావు, సుగుణ రావు, సతీష్, సుకుమార్, రాజేంద్ర ప్రసాద్, ప్రభాకర్, భవ్య పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ అన్న సమారాధనలు

ముదినేపల్లి : గణేష్ ఉత్సవాలు ముగింపు సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో శనివారం అన్న సమారాధనలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలకేంద్రమైన ముదినేపల్లిలోని కారంమిల్లు సందులో గణేష్ ఉత్సవం ముగింపును పురస్కరించుకొని భారీ అన్నసమారాధన నిర్వహించారు.

నేరాలు – ఘోరాలు

పేకాట శిబిరంపై దాడి

జీలుగుమిల్లి : పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి.చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని అంకన్న గూడెం శివారులో శుక్రవారం రాత్రి పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.1,410 నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

జంగారెడ్డిగూడెం: మండలంలోని శ్రీనివాసపురంలోని రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. శ్రీనివాసపురానికి చెందిన పులపాకుల రాజశేఖర్(32) శనివారం ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్లాడు. తిరిగి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదవశాత్తు మరణించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

175 సెల్‌ఫోన్లు స్వాధీనం

ఏలూరు స్పోర్ట్స్ : జిల్లాలో 9వ సారి సెల్‌ఫోన్‌ల రికవరీ జరిగిందని దాదాపు 175 సెల్‌ఫోన్లను పట్టుకుని పోగొట్టుకున్న బాధితులకు తిరిగి అప్పగించమని జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి తెలిపారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శనివారం సెల్‌ఫోన్ల రికవరీపై ఎస్‌పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సిఐ మురళీకృష్ణ, సైబర్ క్రైమ్ ఎస్ఐ మధు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష'

బుట్టాయగూడెం: మెరుగైన ఆరోగ్య సేవలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం చాలా ఉపయోగపడుతుందని ఎంఎల్ఎ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య నిమిత్తం జగనన్న సురక్ష కార్యక్రమం తలపెట్టిందని తెలిపారు.

రాజానగరంలో నిర్వహించిన సురక్షలో ఎంఎల్ఎ బాలరాజు

కొయ్యలగూడెం: మండలంలోని బ య్యనగూడెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం 45 రోజుల పాటు నిర్వహించనుంది. ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు.

ఉంగుటూరు : గ్రామాల్లో అందరికీ మెరుగైన ఆరోగ్య వైద్య సేవలు అందించే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్షా పథకాన్ని సిఎం ప్రారంభించారని ఎంఎల్ఎ వాసుబాబు తెలిపారు. శనివారం వెల్లమిల్లిలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వస్కా కుమార్ రాజా, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఆంజనేయులు పాల్గొన్నారు.

చింతలపూడి: జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్టుగా చింతలపూడి నియోజకవర్గ ఎంఎల్ఎ ఉన్నమాట్ల ఎలిజా తెలిపారు. రేచర్ల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివరామకృష్ణ, ఎపాల్గొన్నారు.

చాట్రాయి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం మండలంలోని బూరుగు గూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఛైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లంకా నిర్మల, గ్రామ సర్పంచి దేశి రెడ్డి హైమావతి, ఎంపిడిఒ కె.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ముసునూరు: పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అదించే దిశగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని నూజివీడు ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తెలిపారు. శనివారం వేల్పుచర్లలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ, ఎంపిడిఒ జి.రాణి, వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన, వైద్యులతో కలిసి వైద్య సేవల స్టాల్‌ను పరిశీలించారు.

ఏలూరు టౌన్ : అందరికీ ఆరోగ్యం జగనన్న లక్ష్యమని, ఈ లక్ష్య సాధన కోసమే సిఎం జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు. చల్లచింతలపూడి, మల్కాపురంలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులకు ఉచితంగా బోర్లు వేయించే ప్రతిష్టాత్మక 'వైఎస్ఆర్ జలకళ' కార్యక్రమం ద్వారా దెందులూరు మండలం చల్లచింతలపూడిలో రైతులకు బోరు మోటార్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పోలవరం: సచివాలయం–1లో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి పాడుం పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.శ్రీను, వైస్ ఎంపిపి మీడియం సింగరాజు పాల్గొన్నారు.

టి.నరసాపురం: జగనన్న సురక్షను ప్రజలందరూ వినియోగించుకోవాలని జడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ ఎండి రజావుల్లా, ఎంపిపి డి.లక్ష్మి, తహశీల్దార్ జెవి.సుబ్బారావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : మండల వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కెఆర్ఎస్ కృష్ణప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 3 నుంచి 19 వరకు మొత్తం ఎనిమిది పంచాయతీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ముదినేపల్లి : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యన్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ పి.మల్లీశ్వరి కోరారు. చిరుగుకోటలో శనివారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

కలిదిండి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చందన ఉమామహేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మసిముక్కు మారుతీ ప్రసన్న, జెడ్‌పిటిసి బొర్రా సత్యవతి, వైస్ ఎంపిపి కట్టా నాగ లక్ష్మి పాల్గొన్నారు.

వృద్ధులను గౌరవించాలి

ప్రజాశక్తి – చింతలపూడి

ప్రతి ఒక్కరూ వృద్ధులను గౌరవించాలని, తల్లిదండ్రులను చూడని పిల్లల గురించి చట్టంలో అనేక చర్యలు ఉన్నాయని చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు తెలిపారు. పట్టణంలో అక్టోబర్ 1వ తేదీన సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా మండల సీనియర్ సిటిజన్స్, మండల వెల్ఫేర్ శాఖ అధ్యక్షుడు చిళ్లపల్లి మోహన్‌రావు ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి సి.మధు బాబుచే మండలంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన నలుగురు సీనియర్ సిటిజన్స్ ఎండి అక్బర్ అలీ, పర్వతనేని రమేష్ బాబు, మందపాటి కృష్ణారెడ్డి, మందపాటి సత్యవతిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జి.రాజేష్ నాయుడు, సీనియర్ సిటిజన్స్ కార్యదర్శి చుండూరు అబ్బయ, లయన్స్ క్లబ్ ముఖ్య సభ్యులు ఎ.పవన్ కుమార్, ఖాజా మొహిద్దీన్, కె.శేష గిరిరావు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగిన టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి – కొయ్యలగూడెం

మండల కేంద్రంలో టిడిపి నిరాహార నిరసన దీక్షలు 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ ముడియం శ్రీను, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు పాల్గొన్నారు. టిడిపి అధిష్ఠానం సూచన మేరకు ప్రజలు వివిధ పరికరాలతో మోత మోగిస్తూ సంఘీభావం తెలపాలని కోరారు.

కామవరపుకోట : గ్రామపంచాయతీలో ఐదవ రోజు ముదిరాజ్ కాలనీ వద్ద రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు బాబుతో నేను అనే కార్యక్రమం నిర్వహించనున్నారు. టిడిపి శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ఆయనకు తోడుగా ఉండాలని, ప్రజా మద్దతు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘంటా సుధీర్‌బాబు, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షుడు జుజ్జురి బాబ్జి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్, సీనియర్ నాయకులు ఘంటా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చింతలపూడి : స్కిల్ డెవలప్‌మెంట్ పథకంలో ఎంతోమంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి వారి జీవితాలను బాగు చేసిన చంద్రబాబు నాయుడుని అక్రమ కేసుల్లో అరెస్టు చేయడం పనికిమాలిన చర్యని చింతలపూడి టిడిపి నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తా రెడ్డి తెలిపారు. ఈనెల 1న తాడేపల్లిగూడెంలో ఉభయగోదావరి జిల్లాల పరిధిలో భారీ ర్యాలీ నిర్వహించబడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, వెంకటేశ్వరరావు, నాగభూషణం పాల్గొన్నారు.

ముసునూరు : చంద్రబాబు నాయుడు ఎటువంటి తప్పు చేయకుండా అరెస్టు చేయడం అన్యాయమని నూజివీడు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తెలిపారు. ముసునూరు మండపం సెంటర్ వద్ద రిలే నిరహార దీక్షలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దే రఘుబాబు, కొల్లి గంగారామ్, లక్కపాము కాంతారావు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : లక్కవరంలో చంద్రబాబు నాయుడు అరెస్ట్‌కు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శనివారం సాయంత్రం జనసేన, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూగర్భ జలాల వినియోగంపై అవగాహన

టి.నరసాపురం: బొర్రంపాలెం హైస్కూల్లో భూగర్భ జలాల పొదుపు, స్థితిగతులపై శనివారం అవగాహనా సదస్సు జాతీయ హైడ్రాలజీ ప్రాజెక్ట్ అధికారి చల్లా వెంకట్రావు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి సూరిబాబు మాట్లాడారు. ప్రాజెక్టుకు అధికారులు పిఎస్.విజయ్ కుమార్, సిహెచ్.వెంకట్రావు విద్యార్థులకు భూగర్భ జలాల యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

చింతలపూడి: మెడికల్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని చింతలపూడి జూనియర్ సివిల్ న్యాయమూర్తి సి.మధుబాబు తెలిపారు. ప్రిన్సిపల్ జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు చింతలపూడి ఏరియా హాస్పిటల్ డాక్టర్‌లు మహర్షి, కళ్యాణ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చింతలపూడి న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్లకు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉచితంగా బిపి షుగరు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పటల్ డాక్టర్‌లు, నర్సులు పాల్గొన్నారు.

రైతులకు ఖరీఫ్ పంట రుణాలివ్వాలి

ప్రజాశక్తి – చింతలపూడి

సొసైటీ బకాయిలు త్వరగా వసూలూ చేసి, రైతులకు ఖరీఫ్ రుణాలు ఇవ్వాలని జిల్లా కోపరేటివ్ సబ్ రిజిస్ట్రర్ కిరణ్ కూమర్ తెలిపారు. రాఘవపురం గ్రామంలో సొసైటీ వద్ద జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖర్చులు జమ సెక్రటరి రమేష్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి డిసిసిబి మేనేజర్ శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ ఉషారాణి, రైతులు గిరిభోగారావు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

ప్రజాశక్తి – జీలుగుమిల్లి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ అని దళిత సంక్షేమ సంఘం నాయకులు చాగంటి సంజీవరావు, అలుగు ఆనంద శేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఆలోచనా విధానం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారికి అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త అలుగు ఆనంద శేఖర్, దళిత సంఘం నాయకులు బాబురావు, ఫ్రాన్సిస్, నక్కా శ్రీను, తలారి సతీష్, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.

'హర్షకుమార్ క్షమాపణ చెప్పాలి'

ప్రజాశక్తి – ఏలూరు టౌన్

రాష్ట్రంలో పార్టీ కష్ట సమయంలో ఉండగా బలోపేతం చేస్తూ, ప్రభుత్వం చేసే ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న నాయకులను విస్మరించడం ఎంత మాత్రం సమంజసం కాదని, తక్షణమే హర్షకుమార్ ఆరోపణలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం మాజీ ఎంపీ జివి.హర్ష కుమార్ శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిడబ్ల్యూసి సభ్యులు, మాజీ మంత్రి వర్యులు నీలకంఠ రఘువీరా రెడ్డి, మాజీ ఎంపీ కెవిపి రామచంద్రంలపై చేసిన వ్యాఖ్యాలను ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజానాల రామ్మోహనరావు తెలిపారు. పార్టీకి నష్టం చేకూర్చే కార్యాక్రమం ఎవరు చేసినా, ఎంతటి వారైనా పార్టీ అదిష్టానం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏలూరు నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ సుబ్రహ్మణ్య శర్మ, డిసిఒ సుబ్బారావు, నెరుగు నాగేంద్ర యాదవ్ పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 82/2021
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...పిటీషనర్లు /వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

3వ రెస్పాండెంటు /ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ రెస్పాండెంటు /ప్రతివాదికి పంపిన పిటీషను నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 527/2018 in O.S. 108/2011
సదరు:
M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది
మరియు
మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
R-18: దాట్ల రామకృష్ణ రాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-20: జి. శ్రీనివాస్, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-21: రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహుదూర్, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహుదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మద్రిపాలెం, విశాఖపట్నం-18.
R-23: శ్రీమతి రాజ కలిదిండి శ్యామల, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజ బహుదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా,
R-25: దాట్ల సుబ్బరాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్, వాల్తేర్ వార్డు, విశాఖ-13
R-36: తేతలి శ్రీధర్, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
R-37: తూమ రమేష్ దాస్, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్థు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు
పై నెంబరు గల I.A. 527/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 527/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA
Advocates
45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

నోటీసు

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం. 81/2021
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...పిటీషనర్లు /వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...రెస్పాండెంట్లు /ప్రతివాదులు

3వ రెస్పాండెంటు /ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ రెస్పాండెంటు /ప్రతివాదికి పంపిన పిటీషను నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767

మహారాజశ్రీ విశాఖపట్టణ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. 526/2018 in O.S. 108/2011
సదరు:
M/s. నిపుణ కన్‌స్ట్రక్షన్స్ తరుపున పార్టనర్ అయిన **శ్రీ యస్.వి. సత్యనారాయణ రాజు** ...పిటీషనరు/వాది
మరియు
మాకెన అచ్యుతరామయ్య పాత్రుడు వగైరాలు ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు
To
R-18: దాట్ల రామకృష్ణ రాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, సా॥గ్రా॥ డోర్ నెం. 50-121-14, బాలాజి హిల్స్, బాలయ్యశాస్త్రి లే-అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-20: జి. శ్రీనివాస్, S/o. జి.వి. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 50-24-8/7, టి.పి.టి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-13.
R-21: రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజు బహుదూర్, S/o. లేటు కుమార వెంకట కృష్ణరాజు బహుదూర్, ప్లాట్ నెం. 203, 2వ అంతస్తు, బ్లాక్-ఏ, కె.యస్.ఆర్. గార్డెన్ వేలీ, మద్రిపాలెం, విశాఖపట్నం-18.
R-23: శ్రీమతి రాజ కలిదిండి శ్యామల, W/o. రాజ కలిదిండి కుమార లక్ష్మి నరసింహ రాజ బహుదూర్, డోర్ నెం.10-103, మొగల్తూరు కోట, పశ్చిమ గోదావరి జిల్లా,
R-25: దాట్ల సుబ్బరాజు, S/o. లేటు సూర్యనారాయణరాజు, ప్లాట్ నెం.211, సి-బ్లాక్, వైశాఖి రెసిడెన్సీ, ఫేకర్ లే-అవుట్, వాల్తేర్ వార్డు, విశాఖ-13
R-36: తేతలి శ్రీధర్, S/o. లేటు వెంకట అప్పారావు, హౌస్ నెం.8-158/A, మనగనూర్ డొంక, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
R-37: తూమ రమేష్ దాస్, S/o. లేటు టి.జి. కృష్ణదాస్, LIG-76, 2వ అంతస్థు, హెచ్.బి. కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం.

నోటీసు
పై నెంబరు గల I.A. 526/2018 in O.S.108/2011 నందు మీరు రెస్పాండెంట్లు/ప్రతివాదులు 18, 20, 21, 23, 25, 36 మరియు 37 అయి యున్నారు. సదరు I.A. 526/2018 **తేది.21-11-2023**న మీ యొక్క హాజరు నిమిత్తము వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగాగాని, మీ తరపు వకీలు గారి ద్వారా గాని పైకోర్టులో **తేది.21-11-2023**న **ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని పక్షంలో పైనెంబరు గల I.A. ను మీ పరోక్షమందు తీర్మానించెదరని మీకు తెలియజేయడమైనది.

V.V. RAVI PRASAD & J.V. RAMAKRISHNA
Advocates
45-57-3/B, Narasimhanagar, Visakhapatnam.

మహారాజశ్రీ మొదటి అదనపు జిల్లా కోర్టు, ఏలూరులో
యమ్.వి.ఓ.పి. నెం. 299/2019
బిట్వీన్:
Shaik Meerabee & Others -పిటిషనర్స్
Vs
పి.కిరణ్‌కుమార్ & Others -రెస్పాండెంట్స్
R-1: పొలాటి కిరణ్‌కుమార్, S/o. ఆదినారాయణ, డ్రైవరు, బప్పనదొర కాలనీ, రోడ్ నెం.1, కాకినాడ, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు కేసు యందు మొదటి రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తం **ది. 31-10-2023 కు శ్రీ కోర్టు వారి యెదుట వాయిదా ఉన్నది. ఆక్షేపణలున్నచో పై తేదీన 10.30 గం॥లకు** హాజరు కాని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

జగ్గవరపు సురేష్‌కుమార్‌రెడ్డి
అడ్వకేటు, నర్సింహారావుపేట
ఏలూరు-6, సెల్: 9441606789

పబ్లిక్ నోటీసు

ప॥గో॥జిల్లా, యనమదుర్రు గ్రామానికి చెందిన నారాయణ సీఫుడ్స్ ప్రొప్రైటర్ ఎ.భారతి అను నేను ది. 29-9-2023వ తేదీన మా సంస్థకు చెందిన నాపేరు మీద ఉన్న యాక్సిస్ బ్యాంకు, భీమవరం బ్రాంచికు చెందిన 14 పూర్తి చేయని, సంతకాలు చేసిన చెక్కులు (Blank Signed Cheques) యనమదుర్రు నుండి భీమవరం వస్తుండగా బండి మీద నుండి జారి పడిపోయినవి. **సదరు 14 చెక్కుల నెంబర్లు 077681, 077682, 80006, 80007, 077685, 79977, 79983, 79986, 79987, 79988, 79990, 79999, 80011, 80014** ఈ నెంబర్లు గల చెక్కులు దొరికిన వారు ఈ క్రింది అడ్రసులో అందచేయవలెను. అందచేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వగలము. అట్లు కాకుండా వాటిని దుర్వినియోగ పరచిన యెడల వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది. సదరు చెక్కులు భీమవరం బ్రాంచి, యాక్సిస్ బ్యాంకునకు చెందినవి.
నోట్: సదరు పై చెక్కులకు సంబంధించిన అకౌంట్లు క్లోజ్ చేసాము.

ఎ.భారతి
ప్రొప్రైటర్, నారాయణ సీఫుడ్స్, యనమదుర్రు, ప॥గో॥జిల్లా. సెల్: 98481 96965

నోటీసు

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 82/2021

బిట్వీన్:
గెద్దం సతీష్ అనే సందీప్ మరియొకరు ...వాదులు
అండ్
గెద్దం రామారావు వగైరా ...ప్రతివాదులు

3వ ప్రతివాది:
యార్లగడ్డ పుష్పలత, తండ్రి: సోమయ్య, వయసు 25 సం॥లు, హిందూ, స్త్రీ, కూలిపని, డో.నెం. 4-6/1, ప్రత్తిపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ ప్రతివాదికి పంపిన దావా సమన్సు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున 3వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది.03-10-2023 వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలియజేసుకోగలరు.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

పి.వేణుగోపాల చౌదరి
తాడేపల్లిగూడెం, అడ్వకేట్, తాడేపల్లిగూడెం.
25-9-23. సెల్: 93469 60767

HDFC BANK
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్.
బ్రాంచి చిరునామా: 1వ అంతస్తు, శ్రీ హరీ టవర్స్, నెం.59ఏ-1-5/1, మేరీస్ స్టెల్లా కాలేజ్ ప్రక్కన, విజయవాడ-520008, ఫోన్: 0866-2429130.
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ హౌస్, సేనపతి బపత్ మార్గ్, లోవర్ పెరల్ (పడమర), ముంబాయి-400013.
CIN: L65920MH1994PLC080618, Website: www.hdfcbank.com

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13 (2) క్రింద.
ఏదైతే దిగువ సంతకందారుడు (పూర్వపు హెచ్.డి.ఎఫ్.సి లిమిటెడ్ ను హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్‌తో విలీనం చేయబడింది, గౌరవనీయమైన యన్.సి.ఎల్.టి-ముంబై 17 మార్చి 2023 నాటి ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన సమ్మేళనం పథకం ద్వారా పరిమితం చేయబడింది) అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క **రూల్ 3తో చదువు**తూ సెక్షన్ 13(12) క్రింద, డిమాండ్ నోటీసు జారీచేస్తు సెక్షన్ 13(2) క్రింద ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) దిగువన సూచిస్తు, దిగువ ఇవ్వబడిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు /ల తేది నుండి 60 రోజులలోపు, సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించమని పేర్కొనడం జరిగినది. దిగువ సంతకందారుడు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) గల సంబంధిత చివరి చిరునామాకు నోటీసులు పంపించడం జరిగింది. దిగువ సంతకందారుడి వద్ద కాపీలు అందుబాటులో ఉన్నాయి. మరియు ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు) వారి అభీష్టానుసారం దిగువ సంతకందారుడి నుండి కార్యాలయం పనివేళలలో కాపీలను పొందవచ్చు. పైదానిని అనుసరించి ఇందుమూలముగా ఇవ్వబడిన నోటీసు ప్రకారం, మరొకసారి, ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టబద్ధ ప్రతినిధు(లు)ను కోరడమేమనగా ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోగా హెచ్‌డిఎఫ్‌సి కు మొత్తాన్ని చెల్లించమని కోరడమైనది. సంబంధిత పేర్లు దిగువ పేర్కొనబడినవి, చెల్లించాల్సిన మరియు / లేదా గుర్తించిన ఈ తేది వరకు కాలమ్(సి)లో పేర్కొన్న సంబంధిత తేదిల నుండి డిమాండ్ నోటీసులో వివరించిన సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో కలుపుకొని, లోను ఒప్పందంలను మరియు ఇతర డాక్యూమెంట్‌లు / రాతపూర్వకాలు చదువుకోవలెను, ఏదైనా సంబంధిత ఋణగ్రహీత(ల) చేత అమలైతే, లోను తిరిగిచెల్లించే బాకీ కొరకు సంబంధిత ఋణగ్రహీత(లు) హెచ్.డి.ఎఫ్.సి కు తాకట్టు పెట్టిన సెక్యూరిటీగా ఉన్న దిగువ సెక్యూరిటీ ఆస్తు(లు) దిగువన ఇవ్వడమైనది.
ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు)ను గమనించవలసింది ఏమనగా చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు అహ్వానం మేరకు అందుబాటులో ఉన్న సమయం ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవచ్చు.

సం.	ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు) / చట్టపూర్వకముగా ప్రాతినిధ్యము వహించువారు(లు)	మొత్తం బకాయిలు	డిమాండ్ నోటిసు తేది.	సెక్యూర్డ్ అస్సెట్(లు) / స్థిరాస్తి వివరములు
1	శ్రీ పలివెల ఆనందరావు (రుణగ్రహీత)	ది. 31-జులై-23* నాటికి రూ.24,02,924/-	ది. 07-సెప్టెంబర్-2023	పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నాన్ మున్సిపల్ ఏరియా, వెంకటాపురం పంచాయతి, ఏలూరు రెవెన్యూ గ్రామం, మాధేపల్లి దక్షిణం వైపు రోడ్డులో గల ఆర్.యస్.నెం.714/1, 714/2లో అనుమతి పొందిన లేఅవుట్ వైడ్ పి.ఆర్.నెం.44, తేది: 31-01-2006 ప్రకారం 116.66 చ.గ.లు లేదా 97.542 చ.మీ.ల భూమిలో గల ప్లాట్ నెం.57 (దక్షిణ భాగం) ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ప్లాట్ నెం.61 భూమి - 21-0, **దక్షిణం:** పంట బోదే -50.0, **పడమర:** 24 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు - 21-0, **ఉత్తరం:** ఈ రోజు షేక్ బాబావలి గారికి అమ్మిన ప్లాట్ నెం.57లో మిగిలిన భాగం - 50-0.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, ఛార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్.డి.ఎఫ్.సి కు ఋణగ్రహీతలు తిరిగి చెల్లించలేక విఫలం చెందినట్టయితే, హెచ్.డి.ఎఫ్.సి వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు) / స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) ఖర్చులు మరియు పర్యవసానాలకు మొత్తం బాధ్యత వహించగలరు.
ఋణగ్రహీత(లు) / చట్టబద్ధ వారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధు(లు) హెచ్.డి.ఎఫ్.సి వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల) / స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేధించమైనది. ఎవరైనా వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించినట్లుయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

ప్రదేశము : విజయవాడ
తేది : 01-10-2023
సం/- అధీకృత అధికారి
హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ లిమిటెడ్